కెరటం (సామాన్యుడి ఆయుధం) న్యూస్
మంగళవారం 27, జూన్ 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ



## దరఖాస్తుల పరిష్కారానికి సత్వర చర్యలు

# చేపట్టాలి

- కలెక్టర్ వీపీ.గౌతమ్
- గ్రీవెన్స్ డేలో బాధితుల నుంచి దరఖాస్తులు స్వీకరణ
- పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశం

ఖమ్మం, జూన్ 26-కెరటం న్యూస్:

గ్రీవెన్స్ డేలో అందిన దరఖాస్తుల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వీపీ.గౌతమ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి సమావేశ మందిరంలో పలు సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను అర్జీదారుల నుండి స్వీకరించి తగు చర్య నిమిత్తం ఆయా శాఖల జిల్లా అధికారులకు ఎండార్సు చేసి పరిష్కారానికి తగు చర్యలకై సూచించారు. ఏన్కూరు మండలం అన్నారుగూడెం గ్రామంకు చెందిన మట్టా వెంకటేశ్వర్లు వికలాంగుల పెన్షన్ మంజూరు చేయగలరని సమర్పించిన దరఖాస్తును జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శాఖకు తగు చర్య నిమిత్తం ఆదేశించనైనది. మిగతా 2లో..





## పొంగులేటి చేరికను

# స్వాగతిస్తున్నా

- పార్లమెంటుకు పోటీ చేస్తానో.. అసెంబ్లీకి పోటీ చేస్తానో తెలియదు: రేణుక చౌదరి

ఢిల్లీ, జూన్ 26: కెరటం న్యూస్

పొంగులేటి కాంగ్రెస్‌లోకొస్తున్నారు. అంతకంటే ముందే ఖమ్మం నేతలు అలర్ట్ అయ్యారు. పార్టీ పెద్దలముందు వాలిపోయారు ఆ జిల్లా ఫైర్‌బ్రాండ్ రేణుక చౌదరి. జిల్లాలో తన వర్గానికి ప్రాధాన్యం లేదన్న అసంతృప్తితో ఉన్న రేణుకా చౌదరి.. కొత్త నాయకులొస్తే తన పొజిషనేంటని హైకమాండ్‌ని అడుగుతున్నారంటూ వస్తున్న వార్తలకు చెక్ పెట్టారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేరికను స్వాగతిస్తున్నట్లుగా ప్రకటించారు. తాను వ్యతిరేకించినట్టు ఎవరు చెప్పారు..? తాను ఎక్కడైనా మాట్లాడానా.. అంటూ ప్రశ్నించారు. ఏ స్థానం నుంచి ఎవరు పోటీ చేయాలి అనేది తాము అనుకుంటే సరిపోదు. అధిష్టానం నిర్ణయిస్తుందన్నారు. తాను పార్లమెంటుకు పోటీ చేస్తానో, అసెంబ్లీకి పోటీ మిగతా 2లో..

## కలెక్టర్, నోడల్ ఆఫీసర్

# ఈవీఎంల తనిఖీ

2వ పేజీలో..



## అర్హులందరికీ ఇండ్లు, ఇళ్ల స్థలాలు

# ఇవ్వాలి

- కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు అమలు చేయాలి
- సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పోతినేని, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

ఖమ్మం రూరల్, కెరటం న్యూస్

తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని లేని పక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో ప్రభుత్వ భూముల్లో ఎర్ర జెండాలు పాతి పేదలకు ఇండ్ల స్థలాలు పంచుతామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు అన్నారు. సిపిఎం ఖమ్మం రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం రూరల్ తాసిల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం నిర్వహించిన ధర్నాకు ముఖ్యఅతిథిగా హాజరైన పోతినేని మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాలైనా పేద ప్రజలకు చేసిందేమి లేదన్నారు.మోడీ ఇతర దేశాలకు వెళ్లి భారతదేశంలో పేదలు ఎవరూ లేరని అందరికీ ఇండ్లు నిర్మించామని మోసపూరితమైన మాటలు అబద్ధాలు గొప్ప గొప్ప ప్రసంగాలు చేస్తూ మాట్లాడుతున్నడని విమర్శించారు. తొమ్మిదేళ్ల ప్రధానిగా ఉండి భారతదేశంలో ప్రెస్ మీట్ కూడా పెట్టని ఏకైక ప్రధాని మోడీనేనని విమర్శించారు. మిగతా 2లో..



వనం నాగయ్య, కెరటం న్యూస్

**సర్వేంద్రియానాం** నయనం ప్రదానం అన్నారు. చూపు కోల్పోతే జీవితం అంధకారమే.. మరి అంతటి ప్రాధాన్యమున్న కండ్లను కాపాడుకోవడంలో చాలా మంది తీవ్రమైన నిర్లక్ష్యం చేస్తుంటారు. కంటి చూపులేక పోతే మనిషి ఏ పనీ కూడా చేయలేడు. చిరుప్రాయం నుండి వృద్ధుల వరకూ కండ్లను జాగ్రత్తగా కాపాడుకుంటేనే భవిష్యత్తు. లేకపోతే కటిక చీకట్లోనే గడపాల్సి వస్తుంది. కాగా సాధరణంగా కంటి చూపు నెమ్మదిగా తగ్గుతూ వస్తే సరైన వైద్యుని సంప్రదించి కంటి చూపును పొందే వీలుంటుంది. కానీ ఒక్కసారిగా కండ్లు కనిపించకుకండా పోతే.. రంగుల ప్రపంచం మాయమై పోయి గాడాంధకారం ఆవరిస్తే.. ఆ ఆవేదన వర్ణనాతీతం. ఇదిగో ఇలాంటి కంటి సమస్యలకు చక్కని పరిష్కారం చూపుతూ ఎంతో మందికి అరుద్కైన, అత్యుత్తమ కంటి వైద్య సేవలు అందిస్తోంది ఖమ్మంలోని శ్రీగురుదత్తా నేత్రాలయ కంటి వైద్యశాల. డా.నందనందన్ ఆధ్వర్యంలో ఆప్తమాలజీలో తన ప్రభంజనాన్ని చాటుకుంటూ ముందుకు సాగుతోంది. తాజాగా అకస్మాత్తుగా కంటి చూపును కోల్పోయేలా విజృంభిస్తున్న డయాబెటిక్ రెటినోపతి సమస్యకు చక్కని చిరునామాగా శ్రీగురుదత్త నేత్రాలయ హాస్పిటల్ తన ప్రభంజనాన్ని సృష్టిస్తోంది. ప్రముఖ ఆప్తమాలజిస్ట్, ప్రతిష్టాత్మక సీఎంసీ వెల్లూరులో ఎంఎస్ పూర్తిచేసి తన వైద్య విద్యలో మూడు గోల్డ్ మెడల్స్ సాధించిన డా.మాదిరాజు నందనందన్ జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా కెరటం న్యూస్‌కు ప్రత్యేకంగా ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన వెల్లడిరచిన వివరాలు ఆయన మాటల్లోనే...



# కంట్లో కల్లోలం

# డయాబెటిక్ రెటినోపతి

## సకల కంటి సమస్యలకు చక్కని పరిష్కారం

## శ్రీ గురుదత్తా నేత్రాలయ



### ఖమ్మం గుమ్మంలో అత్యాధునిక కంటి వైద్యశాల

- అడ్వాన్స్‌డ్ ఫాకో సర్జరీ, రెటినా సెంటర్
- యాగ్ లేజర్ క్యాప్స్‌లోటమీ సేవలున్న ఏకైక హాస్పిటల్
- అమాఫ్ స్మార్ట్ లేజర్ ట్రీట్‌మెంట్‌లో అగ్రస్థానం
- హ్యాట్రిక్ గోల్డ్ మెడలిస్ట్, ప్రముఖ ఆప్తమాలజిస్ట్ డా.మాదిరాజు నందనందన్ అరుదైన సేవలు..

**దయాబెటిక్‌కు ప్రపంచ రాజధానిగా భారత్..**

ప్రపంచంలో దయాబెటిక్‌కు రాజధానిగా పేరుగాంచి, ఇప్పటికే 10కోట్లకు పైగా దయాబెటిక్ పేషెంట్లు, మరో 14కోట్ల మంది ప్రీడయాబెటిక్ రోగులు ఉండటాన్ని బట్టి ఇండియాలో దయాబెటిక్ రోగుల పరిస్థితి ఏంటో అర్థం చేసుకోవచ్చు. కాగా ఇంతటి దుస్థితికి కారణమైన దయాబెటిక్‌తో పేషెంట్లు ఒక్కసారిగా కంటిచూపును శాశ్వతంగా కోల్పోతున్నారు. దయాబెటిక్ రెటినోపతిగా పిలుచుకునే ఈ వ్యాధి ప్రస్తుతం దేశవ్యాప్తంగా దాడిచేస్తోంది. ఐదేండ్లు దాటి షుగర్ పేషెంట్లుగా ఉన్నవారు ఎక్కువగా దీని బారిన పడుతున్నారు. అకస్మాత్తుగా దృష్టిలోపం ఏర్పడితే ఈ వ్యాధి ఫలితంగా శాశ్వతంగా కంటి చూపును కోల్పోతున్న పరిస్థితులు మనం గుర్తిస్తూనే ఉన్నాం. అందుకే కంటి వైద్య సేవలకు చక్కని పరిష్కారం చూపుతోంది శ్రీ గురుదత్త నేత్రాలయ వారి కంటి హాస్పిటల్.

**కంటి వైద్య సేవల్లో అగ్రగామి శ్రీ గురుదత్తా నేత్రాలయ**

ఖమ్మం వైరా రోడ్డులోని శ్రీ గురుదత్తా నేత్రాలయ హాస్పిటల్ అధినేత, గోల్డ్ మెడలిస్ట్ డా. మాదిరాజు నందనందన్ ఖమ్మం కేంద్రంగా కంటి వైద్యంలో అరుదైన సర్జరీలు, వైద్య సేవలు అందిస్తున్నారు. అందులో ముఖ్యంగా అడ్వాన్స్‌డ్ లేజర్ ఫాకో సర్జరీ, యాగ్ లేర్ కాప్సులోటమీ, దయాబెటిక్ ఐ కేర్, అమాఫ్ స్మార్ట్ లేజర్ సర్జరీలు ఇలా అన్ని రకాల కంటి వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని డా.నందనందన్ వెల్లడిరచారు.

**హ్యాట్రిక్ గోల్డ్ మెడలిస్ట్‌గా డా.నందనందన్ రికార్డు..**

వైద్య రంగంలో ఆణిముత్యం లాంటి వైద్యునిగా పేరుగాంచి, ఐఎంఏకు రెండు సార్లు అధ్యక్షునిగా సేవలు అందించి రిటైర్డ్ అయిన డా.మాదిరాజు అశోక్, రంగనాయకి దంపతుల ఇద్దరు సంతానం( అవనిజ, నందనందన్)లో కడపటి వాడు డా.నందనందన్. చిరుప్రాయం నుండే ఎంతో చలాకీగా కనిపించిన డా. నందనందన్ ప్రతిష్టాత్మక సీఎంసీ వెల్లూరులో ఎంఎస్ ఆప్తమాలజీ పూర్తిచేసేందుకు డా.నందనందన్ 2011కు ముందు కఠిన మైన సాధనచేశారు. ఎంబీబీఎస్‌లో అత్యుత్తమ ప్రదర్శన అనంతరం పీజీ ఎంట్రన్స్‌లో జాతీయ స్థాయి రెండో ర్యాంకు దక్కించుకున్నారు. డా.నందనందన్ ఇప్పటి వరకు అనేక మందికి చూపును ప్రసాదించాడు. డా.నందనందన్ ఆధ్వర్యంలో నడుపుతున్న హాస్పిటల్‌లో అన్ని రకాల కంటి వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయి. కాగా డా.నందనందన్ కు భార్య డా.లక్ష్మీయామిని(ఆప్తమాలజిస్ట్), 11ఏండ్ల కూతురు అపూర్వ ఉన్నారు.

**ఇదీ డా.నందనందన్ ప్రస్థానం...**

ప్రాథమిక విద్య ఖమ్మంలోని వీవీసీలో పూర్తి చేసిన నందనందన్ హై స్కూల్ విద్యను ఎన్ఎస్‌పీలోని ప్రభుత్వ పాఠశాలలో పూర్తిచేశారు. నాడు పదో తరగతిలో ముగ్గురంటే ముగ్గురే ఉత్తీర్ణులు కాగా, అందులో నందనందన్ ఒక్కరు ప్రథమ శ్రేణిలో పాసయ్యారు. అనంతరం ఎక్సలెంట్ కాలేజీలో ఇంటర్ పూర్తిచేసి ఎంసెట్ ఎంట్రన్స్ పరీక్షలో రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ర్యాంకు సాధించి ఎంబీబీఎస్‌ను పూర్తిచేశారు. అనంతరం జాతీయ స్థాయిలో రెండో ర్యాంకు సాధించి 2011 నుండి 2014 వరకూ ప్రతిష్టాత్మకమైన సీఎంసీ వెల్లూరులో ఎంఎస్ (పీజీ వైద్య విద్య)ను పూర్తిచేశారు. ఈ క్రమంలోనే 2015 నుండి 17 వరకూ ఖమ్మం మమత హాస్పిటల్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేసి 2017లో ఖమ్మం వైరా రోడ్‌లో శ్రీగురుదత్తా నేత్రాలయ కంటి హాస్పిటల్ ను స్థాపించి తను పుట్టి పెరిగిన గడ్డకు వైద్య సేవలు అందిస్తున్నారు.







